క్లుప్తంగా

ఆశా వర్కర్‌కు ఆర్థికసాయం



బాధితురాలికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ప్యాపిలి: కొద్ది రోజులుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఏనుగుమర్రి ఆశా వర్కర్ గోమతికి తోటి ఆశా వర్కర్లు ఆర్థిక సాయం అందజేశారు.పూజారి అరుణ, రమాదేవి, మణి, లీలావతి తదితర ఆశా వర్కర్లు సోమవారం రూ.9,500 నగదును బాధితురాలికి అందజేశారు.

తోళ్లమడుగు సర్పంచ్ రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా అందజేస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని తోళ్లమడుగు గ్రామ పంచాయితీ సర్పంచ్ మొలక రాజారెడ్డి ఆరోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం ఎంపీడీఓ ప్రసాదరెడ్డిని కలిసి రాజీనామా అందజేసి, సర్పంచ్ బాధ్యతలను ఇతరులకు అప్పగించాలని కోరారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ



విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

దోన్ రూరల్: మండల పరిధిలోని యు.కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఇన్నర్‌వీల్‌క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు శాలిని, హెచ్‌ఎం చంద్రశేఖర్, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కందకం పనులు



పనులను పరిశీలిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి

బేతంచెర్ల: పట్టణంలోని కందకం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి సోమవారం సాయంత్రం మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడితో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

వైఎస్సార్‌బీమా తక్షణ సాయం అందజేత



మృతుడి భార్యకు తక్షణ సహాయం అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్: మండలంలోని యర్రగుడి గ్రామానికి చెందిన పాణ్యం దస్తగిరి(43) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో సోమవారం మృతుడి భార్య రాజమ్మకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్, వార్డు వలంటీర్ దేవచెన్నయ్య, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుడు రామసుబ్బారెడ్డి అందజేశారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగకుమార్

సంజామల: లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకోవాలని ఎంపీడీఓ నాగకుమార్ సూచించారు. మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ పథకం లబ్ధిదారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ బాలచంద్రుడు,ఏపీఓ ప్రకాష్‌రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌రెడ్డి, మునీర్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

● జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతోందని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బిఉప్పులూరు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించారు. ముందుగా నాగిశెట్టిపల్లెలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. బిఉప్పులూరు సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. బిఉప్పులూరు పంచాయితీలో జల్‌జీవన్ కింద రూ.కోటితో ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, రూ.80 లక్షలతో పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడో ఒక రోడ్డు గుంతలు పడితే దాన్ని సాకుగా చూపి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దనరెడ్డి దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ క్రిష్టారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో..

కోవెలకుంట్ల: స్థానిక సచివాలయం–2 పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్(ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే) కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి హాజరై సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఎంపీడీఓ సయ్యదున్నీసా పాల్గొన్నారు.



నాగిశెట్టిపల్లెలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

జగన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

దోన్ రూరల్: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మండల పరిధిలోని ఎందుపెంట గ్రామంలో సోమవారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ననే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ రూ.వేల కోట్లు ఖర్చు చేసి డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ కొనసాగాలంటే మరోసారి జగనన్ననే ముఖ్యంత్రిగా గెలుపించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ ఎర్రిస్వామి, సర్పంచ్ బంగారు జయచంద్ర, ఉప సర్పంచ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● బనగానపల్లె: మండలంలోని నందవరంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జనార్దన్‌రెడ్డి గ్రామ నాయకులు పీఎల్ తులసీశ్వరరెడ్డి, శేషిరెడ్డి, శ్రీనివాసభక్తవత్సలరెడ్డి, రమణ, పెద్దవెంకటసుబ్బయ్య గోపాల్‌రెడ్డి నరసింహారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేశారు.

● సంజామల: మండల పరిధిలోని ముదిగేడులో పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ కాచన రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ నాగకుమార్, మండల సచివాలయ కన్వీనర్ దారెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని ముందుగా సచివాలయంలో సంక్షేమ బోర్డ్‌ను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు.

● బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లె గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, సర్పంచ్ శ్రీరాములు తదితరులు పాల్గొని నాలుగున్నరేళ్లలో ప్రజలు పొందిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించారు.

● అవుకు: రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామాల్లోని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఏం చేసిందో అదే చెప్పండని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి వలంటీర్లకు సూచించారు. సోమవారం కునుకుంట్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. కునుకుంట్ల గ్రామస్తులకు నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా అందించిన లబ్ధిని తెలిపే బోర్డును కాటసాని తిరుపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రమణ్యం, వైఎస్సార్‌సీపీ నాయకుడు పురుషోత్తం నాయుడు పాల్గొన్నారు.



నందవరంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న దృశ్యం



పథకాలతో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

● జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

దోన్ టౌన్: అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సిద్ధం చేయడంలోనూ, ఓటు హక్కు కల్పించడంలోనూ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని వెంకటాచలం ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బూత్ లెవల్ ఆఫీసర్ల సమావేశంలో జేసీ మాట్లాడారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి 18 ఏళ్ల వయస్సు నిండిన వారి వద్ద నుంచి ఎన్ని దరఖాస్తులు స్వీకరించారని, వాటి పరిశీలన ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు. చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని సేచించారు. మార్పులు, చేర్పుల దరఖాస్తులపై ప్రశ్నించగా సమాధానం చెప్పలేక పోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఏర్పాటు చేయనున్న సమావేశాల్లోపు పూర్తి సమాచారం ఇవ్వలేని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ వెంకటరెడ్డి, డోన్, బేతంచెర్ల, ప్యాపిలి తహసీల్దార్లు విద్యా సాగర్, నరేంద్రనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌వర్మ, డోన్ డిప్యూటీ తహసీల్దార్ మధు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

గుట్టాలపల్లెలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

ప్యాపిలి మండలం గుట్టాలపల్లె గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి బీజేపీ జిల్లా కార్యదర్శి వడ్డే మహరాజ్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కేసీ మద్దిలేటి, నాయకులు రాఘవేంద్ర ఆచారి, భరణి రమేష్ వినతి పత్రం ఇచ్చారు.

సాధికార బస్సు యాత్రను జయప్రదం చేద్దాం

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అవుకు: బనగానపల్లె పట్టణంలో ఈ నెల 22న జరుగబోయే వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. సోమవారం స్థానిక ఆయన తన కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తున్నారని నియోజకవర్గం తరపున భారీగా ఘనస్వాగతం పలికేందుకు ప్రతి పల్లె నుంచి ప్రజలు తరలివచ్చేలా ఆయా గ్రామాల నాయకులు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారన్నారు. కుల, మత, రాజకీయాలకు తావులేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ పదవులు ఇచ్చి గుర్తింపు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని బస్సు యాత్ర ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బస్సు యాత్ర నియోజకవర్గమంతా తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.యాత్రకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రమణ్యం, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు సాయినాథ్ రెడ్డి, మూరబోయిన మనోహర్, పార్థసారథి రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బస్సు యాత్ర ఏర్పాట్ల పరిశీలన

బనగానపల్లె: పట్టణంలో ఈ నెల 22న వైఎస్సార్‌సీపీ తలపెట్టిన సాధికార బస్సు యాత్ర ఏర్పాట్లను సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఓబులరెడ్డి పరిశీలించారు. పెట్రోల్‌బంకు కూడలి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి రవికుమార్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అత్తార్‌జాహెద్, సుదర్శన్‌రెడ్డి, కంబగిరి వార్డు సభ్యులు సురేష్ వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఓబులరెడ్డి

భక్తిశ్రద్ధలతో కార్తీక పూజలు



శివపార్వతులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దంపతులు


బనగానపల్లె రూరల్:మండలంలోని యాగంటి క్షేత్రానికి కార్తీక మాసం మొదటి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి జయమ్మ హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



కొలిమిగుండ్లలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


కొలిమిగుండ్ల: మండలంలోని లలితా సుందరేశ్వర స్వామి, బందార్లపల్లె సమీపంలోని నేలబెలుం మల్లేశ్వరస్వామి ఆలయంతో పాటు బెలుం సిద్ధరామేశ్వరస్వామి, కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లె, తుమ్మలపెంట, చింతలాయిపల్లె, గొర్విమానుపల్లె తదితర గ్రామాల్లోని శివాలయాలు కార్తీక సోమవారం కావడంతో భక్తులతో రద్దీగా మారాయి. శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బహుమతులు ప్రదానం



బేతంచెర్లలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆటల పోటీలు, పాటలు, ముగ్గుల పోటీల విజేతలకు స్థానిక గ్రంథాలయంలో సోమవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శేషారెడ్డి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అబ్రహం, గ్రంథాలయ అధికారి మధుశేఖర్ పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

గిద్దలూరు గ్రంథాలయంలో

సంజామల: గిద్దలూరు గ్రంథాలయ శాఖ కేంద్రంలో ఆరు రోజులగా జరుగుతున్న ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంజామల గ్రంథాలయ అధికారి బాలతిమ్మారెడ్డి, కేంద్రం నిర్వాహకులు మద్దిలేటి, ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం శివన్న, పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ



వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న శ్రీరాములు

దోన్ రూరల్: మండల పరిధిలోని దొరపల్లి సచివాలయంలో సోమవారం పలువురికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలు అందజేశామని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్ గంగాదేవి, డాక్టర్ రాంభూపాల్, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు చిరంజీవి పాల్గొన్నారు.

డోన్ విద్యార్థి ప్రతిభ

దోన్ టౌన్: నంద్యాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో డోన్‌కు చెందిన ఉదయ్‌కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జరిగిన పోటీల్లో శాంజో ఇంగ్లిషు మీడియం స్కూల్ విద్యార్థి ఉదయ్‌కుమార్ అండర్ –17 ఫెన్సింగ్ గేమ్ ఇప్పి విభాగంలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థిని విద్యార్థిని సోమవారం పాఠశాలలో యజమాన్యం అభినందించింది.



విజేతను అభినందిస్తున్న దృశ్యం

నేడు ముక్కమల్లలో 'పల్లెకు పోదాం'

సంజామల: మండల పరిధిలోని ముక్కమల్ల గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం పల్లెకు పోదాం కార్యాక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నాగకుమార్ తెలిపారు. ముక్కమల్ల గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆయా కుటుంబాలను సందర్శించి ప్రభుత్వ పనితీరు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తారన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

దోన్ టౌన్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శివరామ్ కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబరు 8 నుంచి అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక దీక్షల సమ్మె నోటీసును సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సూపర్‌వైజర్ పరమేశ్వరిని కలిసి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సుమలత, రహమద్‌బీ, స్వర్ణలత, సుజాత తదితరులు ఉన్నారు.

క్రీడానైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలి



క్రీడాకారులతో గుండం నాగేశ్వరరెడ్డి

బనగానపల్లె: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి సూచించారు. మండలంలోని పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబరు 9 నుంచి 11వ తేదీ వరకు గుంటూరు జిల్లా బాపట్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటరన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం పరమేశ్వరుడు, జిల్లా క్రీడల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రచనలు సమాజానికి మేలు చేయాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి బుగ్గన

బేతంచెర్ల:రచనలు సమాజానికి మేలు చేసేలా ఉండాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం సిమెంట్ నగర్ గ్రామంలో సైకాలజిస్టు లక్ష్మణ్ రచించిన పాజిటివ్ లైఫ్ పుస్తకాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ హెచ్‌ఆర్ జీఎం రాఘవరెడ్డి, వీపీ సుధాకర్ రెడ్డి,నాయకులు యాకోబ్,మహేష్,సత్యం పాల్గొన్నారు.

జగనన్న ముస్లింల పక్షపాతి

● ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల పక్షపాతి అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక కోవెలకుంట్ల రోడ్డులో రూ.1.20 కోట్లతో నిర్మించనున్న షాదిఖానా భవనానికి ముస్లిం మత పెద్దలు సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ ఖాద్రీ (జెండేవాలేసాహెబ్), సయ్యద్ జమిల్ ఖాద్రీలతో కలిసి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే జీఎం టాకీస్ వెనుక ముస్లిం శ్మశానవాటికకు రూ.70 లక్షలతో ప్రహరీ నిర్మించామన్నారు. షియా మతస్తుల కోసం రూ.40 లక్షలతో ఇబాదత్ ఖానా నిర్మించామన్నారు. ప్రస్తుతం ముస్లింలు వివాహాలు చేసుకునేందుకు షాదిఖానా నిర్మాణానికి రూ.1.20 కోట్లు మంజూరు చేయించామన్నారు. మూడు నెలల్లో భవన నిర్మాణం పూర్తవుతుందని, ఇందులోకి కావాల్సిన షామియానాలు, వంట సామగ్రి సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లింల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024లో మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈఈ నాగశ్రీనివాసులు, ఏఈ మహేష్, కాంట్రాక్టర్ మోహన్‌రెడ్డి, ఈఓ ఖలీల్, వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, షేక్‌ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, సర్పంచ్ యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజలో పాతెహాలు చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

బనగానపల్లె రూరల్: బేతంచెర్ల – బనగానపల్లె ప్రధాన రహదారిపై యనకండ్ల సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఎస్‌ఐ రామిరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బేతంచర్ల మండలం గోర్లగుట్ట గ్రామానికి చెందిన మద్దిలేటి(40) గ్రామ సమీపంలోని సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద లారీలకు పట్టాలు కప్పేందుకు రోజు వారి కూలీకి వెళ్లేవాడు. ఆదివారం రాత్రి పనికి వెళ్లిన మద్దిలేటి సోమవారం తెల్లవారుజామున గోర్లగుట్టకు నడిచివస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ రామిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు సంతానం ఉన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాలు

ప్యాపిలి: కుల మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీ ఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి తదితరులు అన్నారు. మండల పరిధిలోని జలదుర్గం సచివాలయం–1 పరిధిలో సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును వారు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించి సమావేశంలో వారు మాట్లాడుతూ పేదలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నవరత్నాలు అమలు చేస్తోందన్నారు. సచివాలయం –1 పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో రూ.22 కోట్ల మేర లబ్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దస్తగిరి, కో ఆప్షన్ మెంబర్ రసూల్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.